మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళి

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు జ్యోతిరావు పూలే చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


చివ్వెంల : సూర్యాపేటలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు


దురాజ్‌పల్లి : పేటలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు


తుంగతుర్తిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కవిత, తదితరులు


దురాజ్‌పల్లి : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ప్రవంతి


అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదతరులు


మద్దిరాల : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది


పెన్‌పహాడ్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు


దురాజ్‌పల్లి : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు




నాగారం తహసీల్దార్ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్


నూతనకల్ : పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


భానుపురి : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీజేఎస్ నాయకులు

తిరుమలగిరిలో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఏపూరి సోమన్న

క్లుప్తంగా

‘టీ సేవ్’ లోగో ఆవిష్కరణ


లోగో ఆవిష్కరిస్తున్న ఏపూరి సోమన్న

తిరుమలగిరి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన ‘టీ సేవ్’ లోగోను వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న మంగళవారం తిరుమలగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల పక్షాన రాజకీయాలకతీతంగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆదేశానుసారం టీసేవ్ లోగోను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మక్బుల్, మందుల రాము, ఇస్మాయిల్, వెలుగు అంజయ్య, సీహెచ్.పరమేష్, ప్రేమ్‌కుమార్, శంభయ్యనాయుడు, సంద వెంకన్న, సురేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

తిరుమలగిరి : అనంతారంలోని మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 16న అర్హత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో వంద సీట్లకు అర్హత పరీక్ష 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 7, 8, 9, 10 తరగతుల్లో మిగిలిన సీట్లకు అర్హత పరీక్ష అదే రోజు మధ్యాహ్నం వంటి గంట నుంచి 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

సూర్యాపేట రూరల్ : ఈ నెల 16న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు ఇమాంపేట ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ శంకర్ నాయక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

బలగం సినిమా ప్రదర్శన

అర్వపల్లి : కొమ్మాల గ్రామంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కునాయక్‌తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో హాజరై సినిమాను తిలకించారు.

ఒలింపియాడ్‌లో ప్రతిభ

సూర్యాపేటటౌన్ : ది అసోసియేషన్ ఆఫ్ మ్యాథమెటిక్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా(ఏఎంఐటీ) వారు నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జే9 పాఠశాలకు చెందిన జె.ఉదయశ్రీ ఆలిండియా 16వ ర్యాంకు సాధించిందని పాఠశాల చైర్మన్ గండూరి ప్రకాష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పాఠశాల చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు సుభాష్, అజయ్‌కుమార్‌లు అభినందించారు.

బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించాలి

పెన్‌పహాడ్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. మంగళవారం మహ్మదాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెలలో మండల స్థాయిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మామిడి అంజయ్య, సముద్రాల రాంబాబు, కొండేటి సుధాకర్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దేవాలయ మాజీ చైర్మన్ మృతి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన అర్వపల్లి శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ దేశిడి నారాయణరెడ్డి (75) మంగళవారం అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాళులర్పించారు. కాగా మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె సునీతారెడ్డి హైదరాబాద్‌లో ఎస్పీగా పనిచేస్తున్నారు. నివాళులర్పించిన వారిలో తిరుమలగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, దూపటి రవి, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, దేశిడి సందీప్‌రెడ్డి ఉన్నారు.

క్రమబద్ధీకరించాలని వినతి

అర్వపల్లి : నాలుగేళ్లుగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మంగళవారం అర్వపల్లిలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లకు మండల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. అలాగే ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని కోరారు. జేపీఎస్‌లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు నవీన్‌రెడ్డి, నెహ్రూనాయక్, లింగయ్య, నారాయణమూర్తి, జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, శ్రీనివాసరాజు, పర్హాన, మాధవిక, కావ్య పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన


తిరుమలగిరి : ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలతకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపకంలో గొర్రెలకు బదులు నగదు ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి గొల్ల, కురుమకు అకౌంట్‌లో డీడీలు లేకుండా నగదు జమ చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. మంగళవారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత గొర్రెల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నిరుపేదలైన యాదవులు డీడీలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం డీడీలను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, తహసీల్దార్ రమణారెడ్డి, పశు వైద్యాధికారి రజిత, మండల పంచాయతీ అధికారి మారయ్య, నాయకులు కదారి లింగయ్య, మల్లేష్, సోమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

తుంగతుర్తి : రెండో విడత గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. మంగళావారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన రెండో విడత గొర్రెల పంపిణీ సన్నాహక సదస్సులో పాల్గొని మాట్లాడారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా మండలానికి 1090 గొర్రెల యూనిట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ మాట్లాడారు. యాదవుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి అసిఫా, ఎంపీఓ రాజేష్, గొర్రెల, మేకల పెంపకందారుల మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా నాగారం మండలానికి 1089 గొర్రెల యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీపీ కూరం మణివెంకన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీపై ప్రజాప్రతినిధులు, కార్యదర్శులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులు తమ కుల ధ్రువీకరణ పత్రంతో పాటు, ఆధార్, బ్యాంకు అకౌంట్ల జీరాక్స్ పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ గాలి శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, ఎల్ఎస్ఏ మురళి, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు బదులు నగదు అందజేయాలి

మద్దిరాల : ప్రభుత్వం యాదవులకు అందజేయనున్న రెండోవ విడత గొర్రెలకు బదులుగా నగదును అందజేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చెవిటి కొమరయ్య, భూతం వీరయ్య, కాడబోయిన మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజీలను సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి : ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించే ప్రత్యేక సర్వీస్ ప్యాకేజీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అసంక్రమిత వ్యాధుల జిల్లా అధికారి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆస్పత్రుల్లో ఎనిమిది రకాల ప్రత్యేక సర్వీసు ప్యాకేజీలను మహిళల కోసమే ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 57రకాల ఉచిత రక్త, మూత్రపరీక్షలు నిర్వహించి 24 గంటల లోపు ఫలితాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మహిళలకు కావాల్సిన వైద్య సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమంలో మహిళలకు సందేహాలను నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి కళ్యాణ్‌చక్రవర్తి

సంక్షిప్తంగా..

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

భానుపురి : వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో మూడో రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, సుమన్ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అర్వపల్లి : వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం కొమ్మాల గ్రామంలో ఎస్ఆర్ వాటర్‌ప్లాంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి, నిర్వాహకుడు నాగరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కునాయక్, కుంటిగొర్ల నాగరాజు, కుక్కడపు సైదులు, వీరభద్రం, సూరారపు శ్రీను పాల్గొన్నారు.

పైలా వాసుదేవరావుకు నివాళి

దురాజ్‌పల్లి : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పైలా వాసుదేవరావు ఆశయాల సాధనకు కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పైలా వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, సామ నర్సిరెడ్డి, పెద్దింటి అశోక్ రెడ్డి, పడమర్తి భరత్, గుంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

సమ్మేళనానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలి

సూర్యాపేట : బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం శివారులోని ఓ తోటలో ఈ నెల 13వ తేదీన ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం స్థలాన్ని పరిశీలించారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని మరింత బలోపేతం చేయుటకు ఈ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13న ఐలాపురం ఎంపీటీసీ పరిధిలోని మూడు గ్రామాలు, చివ్వెంల ఎంపీటీసీ పరిధిలోని మూడు గ్రామాలు, మున్యానాయక్ తండా ఎంపీటీసీ పరిధిలోని మూడు గ్రామాలు ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాధనతో పాటు, అభివృద్ధి భవిష్యత్‌లో దేశాభివృద్ధికి చేయాల్సిన కృషి గురించి వివరించేందుకే ఈ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణతో బీఆర్ఎస్‌ది పేగు బంధం అన్నారు. పురిటి గడ్డపై మరోసారి బీఆర్ఎస్ విజయం తథ్యం అన్నారు. ఎన్నికల సంవత్సరం పనికి మాలిన పార్టీలు పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలను అప్రమత్తతో తిప్పికొట్టాలన్నారు. ఉదయం 8 గంటలకు నుంచి ప్రారంభం కానున్న సమావేశాల దృష్ట్యా భోజన వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళన స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి

అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

భానుపురి : పవిత్ర రంజాన్ మాసం మహోన్నతమైనదని, అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం పట్టణంలోని చర్చ్ కాంపౌండ్ మక్కా మజీద్ ప్రాంగణంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు మంత్రి జగదీశ్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వ మత సమ్మేళనంగా సూర్యాపేట పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు . ముస్లింలు నిత్య ప్రార్థనలలో మత సమైక్యతతో పాటు దేశ సమగ్ర అభివృద్ధికి భగవంతుడిని కోరుకోవాలన్నారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గొపగాని వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ కుమార్, కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, మడిపల్లి విక్రమ్,తాహెర్ పాషా, జహీర్, బాషా మియా, రహీమ్, షకీల్ తో పాటు ముస్లిం మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నాణ్యమైన ధాన్యంతో గిట్టుబాటు ధర


తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ ప్రవంతి

తిరుమలగిరి : రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ అల్తాఫ్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కమీషన్‌దారులు సంకెపల్లి నర్సింహారెడ్డి, సామ ఆంజనేయులు, శర్విరాల సుధాకర్, సుదర్శన్, నాగయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : యాసంగి సీజన్‌కుగాను త్వరలో గ్రామ గ్రామాన ఏర్పాటు కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో మత్స్యసొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉండగా సంబంధిత మత్స్య శాఖ అధికారులు స్పందించడం లేదని చెప్పారు. మత్స్యశాఖ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖలపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ కతురోజు ఉమేష్, పీఆర్ డీఈఈ కొండయ్య, సీడీపీఓ శ్రీజ, ఉద్యానశాఖ అధికారిణి స్రవంతి, మండల అధికారులు, వాస శ్రీకాంత్, మహేష్, అశోక్, మల్లేష్, ఉపేందర్, డాక్టర్లు మణిదీప్, అర్జున్, ఎంపీఓ ఉపేందర్‌రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

పెన్‌పహాడ్ : సీఎం కేసీఆర్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. మంగళవారం తంగెళ్లగూడెంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం మన ఊరు -మనబడి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదె ఈశ్వరమ్మధర్మయ్య, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, దేశగాని శ్రీనివాస్‌గౌడ్, నరేష్, నర్సయ్య, భరత్, కాకునూరి నాగరాజు, కాశయ్యగౌడ్, మామిడి శ్రీను, కోటయ్య పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందిస్తోందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మంగళవారం ఎండ్లపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్ దండి సుగుణమ్మ, నాయకులు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, దండి రమేష్, జ్యోతుల లింగయ్య, కుంట్ల వెంకటనాగిరెడ్డి, రాంరెడ్డి, రవి, జానయ్య, సందీప్, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ భిక్షం, పీఏసీఎస్ చైర్మన్ సీతారాంరెడ్డి

ఏఐకేఎస్ ఆవిర్భావ వేడుకలు

నూతనకల్ : అఖిల భారత కిసాన్ సభ వార్షికోత్సవాలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కూసు సైదులు, నాయకులు ఉప్పుల వెంకన్న, జటంగి వెంకయ్య, కూసు రామచంద్రు, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, భోనగిరి శ్రీకాంత్, బాణాల శివారెడ్డి, జటంగి దేవయ్య, కూసు మహేష్, ఉప్పుల లచ్చయ్య పాల్గొన్నారు.

పొదుపు పథకంపై అవగాహన

నాగారం : మహిళల కోసం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ పొదుపు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగారం సబ్ పోస్ట్ మాస్టర్ మంజుల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీసులో మహిళా సమ్మాన్ పొదుపు పథకంపై మహిళలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా రెండు సంవత్సరాల కాల పరిమితితో మహిళల, బాలికల కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ పొదుపు పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఈ పథకం కింద పొదుపు చేసుకున్న వారికి 7.5శాతం వడ్డీ లభిస్తుందన్నారు. ఈ పథకంలో గరిష్టంగా రూ.2లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు జలాల్, స్వరూప, నర్సయ్య, యాకూబ్, ఆలీ, మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన ‘పది’ పరీక్షలు

చివ్వెంల : మండల పరిధిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతగా ముగిశాయి. మంగళవారం ఆయా పరీక్ష కేంద్రాలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి వెంట మండల విద్యాధికారి గోపాల్‌రావు, తహసీల్దార్ రంగారావు తదితరులు ఉన్నారు.

నూతనకల్ : పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, విజయమేరి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో వివిధ పాఠశాలలకు చెందిన 404మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 402మంది హాజరైనట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు.

పోరుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

పెన్‌పహాడ్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈనెల 14న చివ్వెంల మండల కేంద్రంలో నిర్వహించే ప్రజాపోరుయాత్రను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాంజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజా పోరుయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గులాం హుస్సేన్, పీవైఎల్ నాయకులు సునీల్, హుస్సేన్, రాములు, ఉపేందర్, నాగయ్య పాల్గొన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ

పెన్‌పహాడ్ : 50శాతం రాయితీతో అందిస్తున్న ఉచిత బస్‌పాస్ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఇన్‌చార్జ్ బి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అనంతారం గ్రామంలో ఆర్టీసీ ఉచిత బస్‌పాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఆర్టీసీ దివ్యాంగుల కోసం ప్రతిగ్రామంలో బస్‌పాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి పరందాములు, కట్ల నాగార్జున, మామిడి అంబేద్కర్, కరుణాకర్, మచ్చ శ్రీనివాస్, వెంకట్, దామెర్ల రమేష్, సాయిరి జగదీష్, నవీన్, శేఖర్, కిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్

తిరుమలగిరి : కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు ఆరోగ్య సిబ్బంది మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మల్లెల వందన మాట్లాడారు. ప్రజలు కోవిడ్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా భౌతిక దూరం పాటించాలని, మాస్క్ ధరించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. అవసరమైన వారికి ఆక్సిజన్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, వాసవి, కుమారి, రేణుక, నాగమణి, తేజస్వి, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వినతి

అర్వపల్లి : నూతనంగా ఏర్పడిన సూర్యనాయక్‌తండా గ్రామ పంచాయతీలో కొత్త రేషన్‌దుకాణం ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రేషన్ దుకాణం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు డెగావత్ భిక్షంనాయక్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఏసీఎఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు లునావత్ నాగులునాయక్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, గిరిజనులు